తెలుగు డిజిటల్ న్యూస్
సిరి
....People Voice
విలేకరులు కావలెను
మొదటి సారిగా ఉమ్మడి మెదక్ జిల్లా కోసమే ప్రారంభమై ప్రాంతీయ వార్తలకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్న సిరి దిన పత్రిక మరియు చానెల్ కు జిల్లా, నియోజకవర్గ మరియు మండలాల వారీగా పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఎటువంటి యాడ్స్ టార్గెట్ ఉండదు నెల నెల డబ్బులు కట్టాల్సిన అవసరం లేదు.
కేవలం నిర్భయంగా, నిర్మోహమాటంగా అవినీతి, అభివృద్ధి పై ప్రజా కోణంలో ధైర్యంగా వార్తలు రాయగలిగే విలేకరులు కావలెను.
సిరి TV ...People Voice
ఫోన్ నెం : 99897 78881, 9697 88 99 22



www.siridaily.com
తెలుగు డిజిటల్ న్యూస్
# సిరి
...People Voice
శుక్రవారం, డిసెంబర్ 20, 2024 | సంపుటి-1 సంచిక-9 పేజీలు - 4


## ఇండ్ల సర్వే సజావుగా సాగాలి

- పారదర్శకంగా వివరాలు సేకరించాలి
- ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించాలి
- పొరపాట్లకు తావులేకుండా ఆన్ లైన్ ఎంట్రీ చేయాలి
- నెలాఖరులోగా 100 శాతం సర్వే పూర్తి చేయాలి
- అధికారులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలి
- సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి

వివరాలు 4లో

*ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు. ఆందోల్ మండలం సంగుపేట, చౌటుకూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్జీదారుల వివరాలను సేకరిస్తున్న తీరును పరిశీలించారు.*

ఆందోల్, (సిరిన్యూస్)






## సర్కార్ జాగాపై రాబంధుల కన్ను!

### ఇంటి నంబర్ కేటాయించిన బల్దియా అధికారులు

- పట్టపగలే కబ్జాకు ప్రయత్నం
- అడ్డుకుంటున్న వారిపై దాడులకు యత్నం
- జిల్లా అధికారుల ఇలాఖాలో కబ్జారాజ్యం
- రోడ్డెక్కి ధర్నా చేసిన సంజీవనగర్ కాలనీవాసులు

2



*ఖాళీ జాగా కనిపిస్తే చాలు కబ్జాదారులు రాబంధుల్లా వాలిపోతున్నారు. ప్రైవేట్ వ్యక్తులదైనా, ప్రభుత్వ స్థలమైనా కబ్జా చేయడమే పనిగా పెట్టుకున్నారు. జిల్లా అధికార యంత్రాంగం కొలువున్న సంగారెడ్డి పట్టణంలో పట్టపగలే మమ్మల్ని ఎవరూ ఏం చేయలేరన్న ధీమాతో కబ్జాదారులు యథేచ్ఛగా సర్కారు భూమిని కబ్జా చేస్తున్నా.. అధికారులు మాత్రం కళ్ళు మూసుకొని కొంగ జపం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కబ్జాదారుల నుండి ఎలాగైనా ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కాలనీవాసులు రోడెక్కి ధర్నా చేయడంతో అధికారుల్లో చలనం వచ్చింది.*

సంగారెడ్డి టౌన్, (సిరిన్యూస్)





## సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి

- అందత్వ నివారణకు గ్రామీణ ప్రాంతాలలో హెల్త్ క్యాంపులు
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఓపి, ఐపీ సంఖ్య పెంచాలి
- వ్యాధి నిరోధక టీకాల అందించాలి
- పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు వంద శాతం టీకాలు వేయాలి
- ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమం ద్వారా జిల్లాలో 85% ఓపి ఉన్నట్లు గుర్తింపు
- సిద్దిపేట కలెక్టర్ ఎం.మను చౌదరి

వివరాలు 4లో

## ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

- రద్దీ ప్రదేశాల్లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు
- సురక్షిత ప్రయాణం చేయాలి
- సిగ్నల్స్ జంప్ చేస్తే ఫైన్ తప్పదు
- సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

4



## సీఎం క్రీడా పోటీల్లో ఉద్రిక్తత

- కొట్టుకున్న క్రీడాకారులు
- ఒకరి తలకు తీవ్ర గాయం
- పోలీసుల రాకతో సద్దుమణిగిన గొడవ

3





## మాల మహానాడు నేతల ముందస్తు అరెస్ట్

**శివంపేట, డిసెంబర్ 19(సిరిన్యూస్)** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ మాల మహానాడు నేతలు చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సందర్భంగా శివంపేట్ ఎస్సై మధుకర్ రెడ్డి మాల మహానాడు నేతలను గురువారం ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మలమహానాడు ముఖ్య నాయకులు మెదక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతరాజు బాబురావు మాట్లాడుతూ..ఎస్సీ వర్గీకరణ జరగనివ్వమని, మాల కులంలో కూడా ఆర్థికంగా వెనుకబడిన వారు ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా చెన్నాపూర్ గ్రామ అధ్యక్షుడు యాదగిరి, మండల గౌరవ అధ్యక్షులు బ్యాగారి నరసయ్య, శ్రీనివాస్ ను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది.



## నేరాల నియంత్రణకే కార్డెన్ సెర్చ్

- పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి
- 70 ద్విచక్ర వాహనాలు, 3 కార్లు, 8 టాటా ఏస్ వాహనాలు స్వాధీనం

**పటాన్‌చెరు, డిసెంబర్ 19(సిరిన్యూస్)** నేర నియంత్రణ కోసమే కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని పటాన్చెరు డిఎస్పి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం ఐదు గంటల నుండి ఏడు గంటల వరకు పటాన్చెరు మండల పరిధిలోని చిట్కుల్ గ్రామంలో వడ్డెర కాలనీలో డీఎస్పీ ఆధ్వర్యంలో వంద మంది పోలీసులు, 20 మంది ఎస్సైలు, 8 మంది సీఐలతో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. వడ్డెర కాలనీ కార్డెన్ సెర్చ్ లో 70 ద్విచక్ర వాహనాలు, 10 టాటా ఏస్ వాహనాలు, మూడు కార్లు సరైన పత్రాలు లేకుండా ఉన్నవాటిని సీజ్ చేశామని డిఎస్పి తెలిపారు. పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. నేర నియంత్రణ కోసమే కార్డెన్ సెర్చ్ లు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమిత్ షా క్షమాపణ చెప్పాలి

### సంగారెడ్డిలో బీరయ్య యాదవ్ ర్యాలీ

**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 19(సిరిన్యూస్)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వైఖరికి నిరసిస్తూ గురువారం బీసీ సంక్షేమ సంఘం, జాతీయ ప్రధాన కార్యదర్శి వీరయ్య యాదవ్ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు స్థానిక అయిపోయి నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీరయ్య యాదవ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల దేవుడైన అంబేద్కర్ ను రాజ్యసభలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు రామారావు, అశోక్, ప్రభుదాస్, జైపాల్ నాయక్, అనంతయ్య, లక్ష్మయ్య, శ్రీకాంత్, యాదగిరి, పవన్ పాల్గొన్నారు.

# సర్కార్ జాగాపై రాబంధుల కన్ను!

- ఇంటి నంబర్ కేటాయించిన బల్దియా అధికారులు
- పట్టపగలే కబ్జాకు ప్రయత్నం
- అడ్డుకుంటున్న వారిపై దాడులకు యత్నం
- జిల్లా అధికారుల ఇలాఖాలో కబ్జారాజ్యం
- రోడ్డెక్కి ధర్నా చేసిన సంజీవనగర్ కాలనీవాసులు



**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 19(సిరిన్యూస్)** ఖాళీ జాగా కనిపిస్తే చాలు కబ్జాదారులు రాబంధుల్లా వాలిపోతున్నారు. ప్రైవేట్ వ్యక్తులదైనా, ప్రభుత్వ స్థలమైనా కబ్జా చేయడమే పనిగా పెట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. సంగారెడ్డి పట్టణంలోని సంజీవనగర్ కాలనీకి చెందిన సర్వే నంబర్ 244/1 లో ప్రభుత్వ స్థలాన్ని ఇండ్లులేని నిరుపేదలకు కేటాయించగా మరో 750 గజాల స్థలంలో జిల్లా కలెక్టర్ ఇటీవల బస్తీ దవాఖాన మంజూరు చేసి నిర్మాణం చేపడుతున్నారు. ఈ భవనం స్థలం పోగా మరో 500 గజాల స్థలంలో కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని కాలనీవాసులు పలుమార్లు విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే ఆ స్థలాన్ని ఎలాగైనా కబ్జా చేయాలన్న ఉద్దేశ్యంతో కొందరు కబ్జాదారులు గ్రూపుగా మారి ఏకంగా తమవశం చేసుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తున్నారు. అనుకున్నదే తడవుగా మున్సిపల్ కార్యాలయంలో నుండి ఈ స్థలానికి సంబంధించి ఇంటి నంబర్ కేటాయించుకొని హైకోర్టు నుండి ఇంజెక్షన్ ఆర్డర్ తీసుకు వచ్చారు. అయితే ఇక్కడ ఎలాంటి ఇంటి నిర్మాణం లేదని, మున్సిపల్ రికార్డుల్లో సైతం ఇంటి నంబర్ లేదని కాలనీవాసులు ఫిర్యాదు చేసినా మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రభుత్వ స్థలమని నిర్ధారిస్తూ బోర్డులను ఏర్పాటు చేయాల్సింది పోయి కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఈ విషయంలో వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ పలుమార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళగా అతనిపై భౌతికదాడులకు సైతం పాల్పడుతున్నారని బాధితుడు వివరించారు.

### ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని ధర్నా

ప్రభుత్వ స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలని కోరుతూ సంజీవనగర్ కాలనీవాసులు ప్రధాన రోడ్డుపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని కొందరు కబ్జా చేస్తున్నారని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, పైగా వారికే సహకరిస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేసి రాస్తారోకో చేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అధికారులకు ఫిర్యాదు చేస్తున్నామని కబ్జాదారులు భౌతికదాడులకు దిగుతున్నారని ఆరోపించారు. దీంతో పోలీసులు వచ్చి కాలనీవాసులకు నచ్చజెప్పి కబ్జాదారులపై చర్యలు తీసుకునేలా చూస్తామని చెప్పడంతో శాంతించారు. వెంటనే ప్రభుత్వ స్థలంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.



### ఎలాంటి ఇంటి నంబర్ ఇవ్వలేదు.. మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహాన్

సంజీవనగర్ కాలనీలో ప్రభుత్వ స్థలానికి సంబంధించి తాము ఎవరికీ ఇంటి నంబర్ కేటా యించలేదు. ప్రభుత్వ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా చర్యలు తీసుకుంటాం. పట్టణంలో ఎవరైనా ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

# చేర్యాల కోర్టు భవనం ప్రారంభానికి సిద్ధం చేయాలి

## ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా జడ్జి రమాదేవి

**సిద్దిపేట, డిసెంబర్ 19( సిరి న్యూస్ )** చేర్యాల మున్సిపాలిటీలో జూనియర్ సివిల్(సెషన్) కోర్టు భవనం ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా జడ్జి రమాదేవి అధికారులను ఆదేశించారు. గురువారం చేర్యాల మున్సిపాలిటీలోని పాత ఎంపీడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేయబోయే జునియర్ సివిల్ (సెషన్) కోర్టును అతి త్వరలో ప్రారంభించడానికి ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి జిల్లా జడ్జీ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నేషనల్ హైవే నుండి భవనానికి లోనికి వచ్చే మార్గంలో వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేయాలని, బయట ఎలాంటి గుంతలూ కనబడకుండా పుడ్చాలని మున్సిపల్ అధికారులను తెలిపారు.హైకోర్టు పలువురు ప్రముఖులతో ప్రారంభం కావునా బారి బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని ఎసిపి సతీష్ కి ఆదేశించారు. మున్సిపల్, రెవెన్యూ, పోలిస్, బార్ కౌన్సిల్ సభ్యులందరు సమన్వయం తో ప్రారంభానికి సిద్దం చేయాలని ఆదేశించారు. వీరి వెంట సిద్దిపేట ఆర్డిఓ సదానందం, డిఎల్పిఓ మల్లిఖార్జున్, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, ఎంపిడిఓ మహమ్మద్ అలీ, పోలిస్ అధికారులు హాజరయ్యారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**రామాయంపేట, డిసెంబర్ 19(సిరిన్యూస్)** రామాయంపేట మండలం రాయిలాపూర్ గ్రామంలో అన్నబోయిన రాధ, గొల్ల సుజాత, రాగి రాజయ్య, నర్సాగౌడ్, ల్యాగల సతీష్, కొంతలపల్లి స్వామి బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరామర్శించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ గతంలో రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన అన్నబోయిన సావిత్రి కుటుంబాన్ని కూడా ఆయన పరామర్శించారు. ఆ కుటుంబంలో ఉన్న ఇద్దరు పిల్లలకు 25 వేల రూపాయల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట రాయిలాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సార్గు యాదగిరి, జిన్న సహదేవ్,వెంకట్ గౌడ్,చాకలి రామచంద్రం, పోచబోయిన కుమారస్వామి, భూకరుణ,సార్గు రమేష్,రాజేందర్, జిన్న ఎల్లయ్య, జిన్న శంకర్, తాడెం రాజు పాల్గొన్నారు.





## నిర్భందాలతో పోరాటాన్ని ఆపలేరు

### మాల హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు విట్టల్

**హత్నూర, డిసెంబర్ 19(సిరిన్యూస్)** అక్రమ అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరని మాల హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసాల విట్టల్,మాల మహానాడు జిల్లా కార్యదర్శి ఆంజనేయులు అన్నారు. చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు గురువారం మాల మహానాడు నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కటిగా ఉన్న దళితుల మధ్య చిచ్చు పెట్టేందుకు యత్నిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగట్టేందుకే చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. పార్లమెంటు వేదికగా అంబేడ్కర్ ను తక్కువ చేసి మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా పై రాజ్యాంగ ధిక్కరణ క్రితం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అరెస్టైన వారిలో జై భారత్ ఎస్సి విభాగం జిల్లా అధ్యక్షుడు విష్ణు,మాల మహానాడు మండల అధక్షుడు రాజీవ్ గాంధీ, పద్మారావు, మహిపాల్ ఉన్నారు.

## అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలి

### అంబేడ్కర్ సంఘం గౌరవ అధ్యక్షుడు జోగయ్య



**హత్నూర, డిసెంబర్ 19 (సిరిన్యూస్)** ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా ను వెంటనే పదవి నుంచి తొలగించాలని అంబేడ్కర్ సంఘం గౌరవ అధ్యక్షుడు జోగయ్య డిమాండ్ చేశారు. గురువారం దౌల్తాబాద్ అంబేడ్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. అమిత్ షా చిత్రపటాన్ని దహనం చేస్తూ జై భీమ్ అంటూ నినదించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అమిత్ షా వ్యాఖ్యలు కుల మతాల మధ్య చిచ్చు పెట్టే విధంగా, మనువాదాన్ని ప్రోత్సహించేలా ఉన్నాయన్నారు.కార్యక్రమంలో ఈశ్వర్, రవి,రాములు,దుర్గయ్య,నవీన్,ప్రభు,ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కొన్యాల వెంకటేశం,ఎండి అజీజ్,అరిగె సాయికుమార్ ఉన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన టీఎన్జీవోలు

**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 19(సిరిన్యూస్)** భారత రాజ్యాంగకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధించాలని కోరుతూ గురువారం టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు జావెద్ అలీ ఆధ్వర్యంలో సంగారెడ్డి పాత బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జావిద్ అలీ మాట్లాడుతూ దేశానికి స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ గురించి ఎంతో తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నదని, దేశానికే గొప్ప ఆదర్శవంతుడని, అంబేద్కర్ ను ఎవరు అవమానించినా చరిత్రహీనులవుతారని టీఎన్జీవోస్ నాయకులు పేర్కొన్నారు.

# సీఎం క్రీడా పోటీల్లో ఉద్రిక్తత

- కొట్టుకున్న క్రీడాకారులు
- క్రీడాకారుడి తలకు తీవ్ర గాయం
- పోలీసుల రాకతో సద్దుమణిగిన గొడవ

**సిద్దిపేట, డిసెంబర్ 19(సిరిన్యూస్):** సిద్దిపేట జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన సీఎం కప్ క్రీడలలో కబడ్డీ క్రీడాకారులు కుర్చీలతో, పిడిగుద్దులతో కొట్టుకున్నారు. హుస్నాబాద్, మద్దూర్ మండలాలకు చెందిన కబడ్డీ టీములు ఫైనల్ కు చేరాయి. ఈ క్రమంలో మద్దూరు మండలం జట్టు గెలుపొందగా హుస్నాబాద్ రన్నర్ గా నిలిచింది. దాంతో ఇరుజట్ల క్రీడాకారుల మధ్య రెచ్చగొట్టుకునే పరిస్థితి నెలకొన్నది. ఈ క్రమంలో జరిగిన గొడవలో రెండు జట్ల క్రీడాకారులు కొట్టుకున్నారు.దాంతో హుస్నాబాద్ క్రీడాకారుడు నాగరాజు తలకు తీవ్రంగా గాయం అయింది. అప్పటిదాకా ఆటలతో ఉన్న గ్రౌండ్ కొట్లాటకు తావిచ్చింది. అక్కడ ఉన్న కుర్చీలతో క్రీడాకారులు కొట్టుకోవడంతో సుమారు 50 కి పైగా కుర్చీలు విరిగిపోయినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ఇరువర్గాలను అదుపు చేశారు.

### ఓటమిని స్ఫూర్తిగా తీసుకోవాలి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కడెం లింగమూర్తి

క్రీడలలో ఓడిన వారు ఓటమిని స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడెం లింగమూర్తి సూచించారు. మూడు రోజులుగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో కొనసాగిన సీఎం కప్ క్రీడలు గురువారం ముగిసాయి. క్రీడలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రతి గ్రామం నుంచి క్రీడాకారులు పాల్గొనే విధంగా క్రీడా పోటీ నిర్వహించడం సంతోషకరమన్నారు. గెలుపోటములు సహజమైనప్పటికీ ప్రతి క్రీడాకారుడు గెలిచేందుకు నిరంతరం సాధన చేయాలని సూచించారు. సిద్దిపేట జిల్లాలోని క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో గెలుపొంది, ఈ ప్రాంతం ప్రతిష్టను కాపాడాలని కోరారు. ఓడిన క్రీడాకారులు భవిష్యత్తులో గెలుపు తమదేగా భావించి ముందుకు సాగాలన్నారు. క్రీడలలో కొట్లాడుకోవడం సరికాదని దానివల్ల వ్యక్తికి ప్రాంతానికి నష్టం వాటిల్లుతుందని సూచించారు.




# చిన్నారుల భవిష్యత్తుకు అంగన్వాడీలు కీలకం

- చిత్తశుద్ధితో బాధ్యతలు నెరవేర్చాలి
- ఉత్సాహంగా అంగన్వాడీ ఉపాధ్యాయుల మేళా
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 19(సిరిన్యూస్)** చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అంగన్వాడీల పాత్ర కీలకమని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం అందోల్ శివారులోని, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాట పాట సాంస్కృతిక పరిజ్ఞానం వంటి అంశాలపై లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో జరిగిన జిల్లా స్థాయి అంగన్వాడీ ఉపాధ్యాయుల మేళాను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారి ఉద్దేశించి మాట్లాడారు. చిన్నారుల మీద వికాసానికి అంగన్వాడి కేంద్రాలు దోహద పడతాయన్నారు. చిన్న వయసు నుంచి పిల్లలకి అందించాల్సిన ప్రాథమిక విద్యా క్రమశిక్షణ ఆహారం ఆరోగ్యం వంటి అంశాలు పిల్లలు ఎదుగుదలకు ఎంతో తోడ్పడతాయన్నారు. అంగన్వాడికి ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి వారికి విద్యా సాంకేతిక శాస్త్రీయ పద్ధతులు పిల్లల మానసిక స్థితిగతులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకొని వారిని తీర్చిదిద్దడానికి అవసరమైన మార్గదర్శకాలను అందించారు. ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ సమీకృత దృష్టికి తీసుకురావాలని అందరూ సమిష్టిగా పనిచేయడం ద్వారా పిల్లల అభివృద్ధిని సాధించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ లలిత కుమారి, ఆర్డిఓ పాండు, తహసిల్దార్ విష్ణు సాగర్, జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన సిడిపివోలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సీఎం కప్ పోటీలు

- గెలుపొందిన క్రీడాకారులకు ప్రశంసాపత్రాలు
- జిల్లా యువజన, క్రీడల అధికారి నాగరాజు

**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 19(సిరిన్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సిఎం కప్ 2024 జిల్లా స్థాయి పోటీలలో నాలుగవ రోజు బాలురు, బాలికల విభాగం లో అథ్లెటిక్ మరియు షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. రెండు క్రీడలలో కలిపి మొత్తం 400 మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు. పోటీల ముగింపు సమావేశానికి జిల్లా యువజన, క్రీడల అధికారి నాగరాజు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ సి.ఎం కప్ 2024 జిల్లా స్థాయి క్రీడలలో నాలుగవ రోజు క్రీడల పోటీలు మెదక్ అవుట్ డోర్ స్టేడియం, పి.ఎన్.ఆర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించామని అన్నారు. అథ్లెటిక్స్ లో 23 మంది బాలురు 23 మంది బాలికలు మొత్తం 46 మంది అలాగే షటిల్ బ్యాడ్మింటన్ నందు 8 మంది బాలురు 8 మంది బాలికలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.గెలుపొందిన క్రీడాకారులు ఈనెల 27వ తేదీ నుండి హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈనెల 20న మెదక్ స్టేడియంలో పురుషులకు, మహిళలకు చెస్, యోగ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి మధు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి దాసరి మధు, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీనివాసరావుతో పాటు పీ.డీలు శ్యామయ్య, రాజేందర్, వినోద్, వివిధ మండలాల నుండి విచ్చేసిన వ్యాయామ ఉపాద్యాయులు పాల్గొన్నారు.



## కేటీఆర్‌పై అక్రమంగా ఏసీబీ కేసు

- డైవర్షన్ రాజకీయాలకు తెరలేపిన సీఎం రేవంత్‌రెడ్డి
- నిర్బంధాలు, కేసులు పెట్టినా పోరాటం ఆగదు
- మాజీ కార్పోరేషన్ చైర్మన్ దేవీప్రసాదరావు



**జహీరాబాద్, డిసెంబర్ 19(సిరి న్యూస్)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ కార్పోరేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నేత దేవీప్రసాదరావు తెలిపారు. గురువారం ఆయన సిరి ప్రతినిధితో మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయలేక, ఆరు గ్యారంటీలు ఇవ్వలేక ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేక డైవర్షన్ రాజకీయాలకు తెరలేపి ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుర్మార్గపు చర్యలని విమర్శించారు. ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా వచ్చిన ప్రజా ఆగ్రహానికి గురైన కాంగ్రెస్ కేటీఆర్, హరీష్‌రావు లాంటి నాయకులపై టార్గెట్ రాజకీయాలు చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే కుట్ర చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో లేని ముఖ్యమంత్రి ఉద్యమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి అరెస్టు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎన్ని నిర్బంధాలు పెట్టినా, కేసులు నమోదు చేసినా, అరెస్ట్ చేసినా కేసీఆర్ నాయకత్వంలో ఇచ్చిన హామీలు అమలు అయ్యే వరకు పోరాటం ఆగదన్నారు. కేటీఆర్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కేవలం కక్ష సాధింపు దిశగా ఈ రేసును రద్దుచేసి ఇప్పుడు కేటీఆర్ గారి మీద అక్రమ కేసులు నమోదు చేసి రేవంత్ రెడ్డి కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడడం కాంగ్రెస్ దుర్మార్గ పాలనకు నిదర్శనమన్నారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు బంద్ చేసి పరిపాలనపై దృష్టి సారించాలని దేవీప్రసాదరావు సూచించారు.



# సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

**-జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**

**వెల్దుర్తి, డిసెంబర్ 19(సిరిన్యూస్)** వెల్దుర్తి మండల ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలు నియంత్రించడంతోపాటు చోరీలను అరికట్ట వచ్చని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు గురువారం వెల్దుర్తి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు నేను సైతం అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో గ్రామాలలోని బ్యాంకులు, ఫంక్షన్ హాల్లో, హోటళ్ళు, దాబాల వద్ద సిసి కెమెరాలు లోపల కాకుండా బయట కూడా ఏర్పాటు చేయాలని దీని ద్వారా చోరీలను అరికట్టవచ్చని తెలిపారు. అక్రమంగా ఇసుక మట్టిని గ్రామాల శివారులలో డంప్ చేసి టిప్పర్లు, లారీల ద్వారా బయట ప్రాంతాలకు తరలిస్తే వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామాలలో డ్రగ్స్ గంజాయి ఇతర పదార్థాల వాడకంపై పోలీసులకు ప్రజలు సమాచారం ఇవ్వాలని, మత్తుకు బానిసైన వారికి కౌన్సెలింగ్ నిర్వహించడంతో పాటు విక్రయించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్పీ వెంట తూప్రాన్ డిఎస్పి వెంకట్‌రెడ్డి, సిఐ రంగాకృష్ణ, స్థానిక పోలీసులు ఉన్నారు.

# కేటీఆర్‌ను అక్రమంగా ఇరికించారు

**మెదక్ బీఆర్‌ఎస్ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు**



**మెదక్, డిసెంబర్ 19 ( సిరిన్యూస్)** అసెంబ్లీలో కేటీఆర్, హరీష్‌రావు ధాటిని తట్టుకోలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పించుకోవడానికి కేటీఆర్ పై కేసు వేసి భయ భ్రాంతుల కు గురి చేసి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అడగకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని తెరాస పార్టీ మెదక్ పట్టణ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు అన్నారు. ఫార్ములా ఈ రేసులో రాష్ట్రానికి లాభాలు తీసుకొచ్చిన కేటీఆర్ పై అక్రమ కేసులు వేసి వేధిస్తే ఈ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. తెలంగాణ కోసం నిరంతర పోరాటం చేసి ప్రాణ త్యాగానికి సిద్ధపడి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చి ప్రపంచ చిత్రపటంలో తెలంగాణ రాష్ట్రాన్ని గుర్తించే విధంగా అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీనీ ఏదో విధంగా అప్రతిష్ట పాలు చేయడానికి చేతగాని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసే దుర్బుద్ధికి ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు.

# సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి

- **జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి**

**సిద్దిపేట, డిసెంబర్ 19(సిరిన్యూస్)** సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆధ్వర్యంలో జిల్లాలో పనిచేస్తున్న వైద్యాధికారులకు జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అన్ని ఆరోగ్య కార్యక్రమాల పైన సేవల, పని తీరు పైన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో అందత్వ నివారణ కొరకు శంకర ఐ హాస్పిటల్ హైదరాబాద్ లో పనిచేస్తుందని, జిల్లాలో అంధత్వ నివారణ కోసం చేపట్టే కార్యక్రమంలో భాగంగా జిల్లా లోని 26 మండలాలలో శంకర ఐ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించడం జరుగుతుందని సుమారు 3వేల 750 మంది క్యాట్రాక్ట్ సర్జరీ లు అవసరం ఉన్నాయని, ప్రతి మండలంలో వీరందరికీ సర్జరీలు అందించాలని దీనికోసం కోసం క్యాంపుల నిర్వహణ తదితర ఏర్పాట్లు చేయనున్నట్టు ప్రతి గురువారం మండలంలో ఒక ప్రాంతంలో క్యాంపు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆ తర్వాత జిల్లాలోని వైద్య అధికారులకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఓపి /ఐపి సంఖ్య పెంచాలనీ, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో చేపడుతున్న, కార్యక్రమంలో భాగంగా పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు వంద శాతం టీకాలు అందే విధంగా చూడాలని, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమం ద్వారా జిల్లాలో 85% ఓపి ఉందని, 70 శాతం గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు దృష్టి సారించి మరింత ఓపిని పెంచాలని, ఈ సంజీవ



నిలో కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వెనకబడి ఉన్నాయని వాటి పైన దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్విన్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నారాయణరావు, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఆనంద్, డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ శ్రీ కళ డాక్టర్ శ్రీకాంత్ యాదవ్ జిల్లాలో పనిచేస్తున్న వైద్యాధికారులు, ఏఎస్వో, డీఎస్వోలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

- **సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్**

**పటాన్‌చెరు, డిసెంబర్ 19(సిరిన్యూస్)** సంగారెడ్డి జిల్లా పాశమైలారం ఇండస్ట్రియల్ ఏరియాలో అధిక ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి గురువారం నాడు సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో పాశమైలారం ఇండస్ట్రియల్ ఏరియాలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ వద్ద గల కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించి, సురక్షిత ప్రయాణం చేయాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ జంప్ చేసినట్లయితే హై రెజల్యూషన్ గల ఎ.యం.పి.ఆర్. సిసి కెమెరాల ద్వారా ఫైన్ విధించడం జరుగుతుందన్నారు. అన్ని పరిశ్రమలకు సంబంధించిన యాజమాన్యాలు సొసైటీలో మెంబర్ గా చేరాలని సూచించారు. ఈ సొసైటీ ద్వారా పరిశ్రమలు, పరిశ్రమలలో పని



చేస్తున్న ఉద్యోగుల, మహిళా, ఉద్యోగుల భద్రత కు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఎస్ఎస్ఎస్సీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, వివిధ కంపెనీలకు చెందిన పారిశ్రామిక వేత్తలు పటాన్ చెర్వు సబ్‌డివిజన్ ఇన్స్పెక్టర్స్ లాలు నాయక్, నాగరాజు, స్వామి గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండ్ల సర్వే సజావుగా సాగాలి

- **జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**
- **ఆందోల్, చౌటకూర్‌లో అధికారుల సర్వే తీరు పరిశీలన**

**ఆందోల్, డిసెంబర్ 19(సిరిన్యూస్)** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు. ఆందోల్ మండలం సంగుపేట, చౌటుకూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్నఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ గురువారం క్షేత్రస్థాయిలో ప రిశీలించారు. సర్వేయర్లు ఇంటింటికీ తిరుగుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్జీదారుల వివరాలను సేకరిస్తున్న తీరును పరిశీలించిన కలెక్టర్, వారికి సూచనలు చేశారు. రోజుకు ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా, అని ఆరా తీశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, పొరపాట్లకు తావులేకుండా దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ మొబైల్ యాప్ లో జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఈ నెలాఖరులోగా నూటికి నూరు శాతం సర్వే పూర్తి అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు.కలెక్టర్ వెంట పిడి మేప్మా గీత, ఆర్డీవో పాండు, తాసిల్దార్ విష్ణు సాగర్ సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.





# గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పర్యటనకు ఏర్పాట్లు

- **ఈనెల 22న మెదక్, కొల్చారంలో పర్యటన**
- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 19(సిరిన్యూస్)** ఈనెల 22వ తేదీన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ మెదక్ కేథడ్రల్ చర్చ్ సందర్శన, కొల్చారం మండలం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో విద్యార్థినిలతో ముఖాముఖి కార్యక్రమానికి హాజరు కానున్నందున ఏర్పాట్లలో ఎలాంటి లోటుపట్లు ఉండద్దని చర్చి నిర్వాహికులకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. ఈ సందర్భంగా గురువారం నాడు గవర్నర్ రాకకు ఏర్పాట్లపై చర్చిని సందర్శించి ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఏర్పాట్ల కోసం మెదక్ ఆర్డీఓ రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, చర్చ్ ప్రెసిడెంట్ శాంతయ్య, సెక్రెటరీ బోని తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రూట్ మ్యాప్,, పార్కింగ్, చర్చి ఆవరణలో ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చి నిర్వాహకులు, అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మెదక్ పట్టణంలో కేథడ్రల్ చర్చ్ ఈనెల 25వ తారీకు వరకు వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని ఉత్సవాలు నిర్వహించడంలో భాగంగా ఉన్నతాధికారులు తాకిడి మెదక్ జిల్లాలో ఉంటుందని తెలిపారు. ముందస్తుగా ఈనెల 22వ తారీఖున ఆదివారం గవర్నర్ పర్యటనలో భాగంగా చర్చి సందర్శిస్తారని నేపథ్యంలో ఏర్పాట్లలో లోటుపాట్లు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.